Government of Tamilnadu

# మూడవ తరగతి

## STANDARD THREE
## TELUGU MEDIUM

కాలావధి III TERM III

భాగము 2 Volume 2

గణితము
MATHEMATICS

విజ్ఞాన శాస్త్రము
SCIENCE

సాంఘిక శాస్త్రము
SOCIAL SCIENCE

*Untouchability is Inhuman and a Crime*

Department of School Education

© Government of Tamilnadu

First Edition - 2012
Revised Edition - 2013
Reprint - 2014
(This book is published under Uniform System of School Education Scheme in Trimester Pattern)

Textbook Prepared and Compiled By

State Council of Educational Research and Training

College Road, Chennai - 600 006.

Textbook Printing

Tamil Nadu Textbook and Educational Services Corporation

College Road, Chennai - 600 006.

This book has been printed on 80 G.S.M. Maplitho Paper

Price : Rs.

Printed by Web Offset at :

Textbook available at

**www.textbooksonline.tn.nic.in**

# విషయ సూచిక

## గణితము (1-61)
(MATHEMATICS)


| అధ్యాయము | పాఠ్యాంశము | పేజి సంఖ్య |
|---|---|---|
| 1. | కాలం | 1 |
| 2. | డబ్బు | 17 |
| 3. | భిన్న సంఖ్యలు | 28 |
| 4. | అమరికలు | 38 |
| 5. | దత్తాంశం | 51 |


## విజ్ఞాన శాస్త్రము (62-102)
(SCIENCE)


| అధ్యాయము | పాఠ్యాంశము | పేజి సంఖ్య |
|---|---|---|
| 1. | గాలి...! చిరుగాలి...!! | 64 |
| 2. | నీరు | 75 |
| 3. | చంద్రునివైపు | 86 |
| 4. | బొమ్మల ప్రపంచము | 95 |


## సాంఘిక శాస్త్రము (103-143)
(SOCIAL SCIENCE)


| అధ్యాయము | పాఠ్యాంశము | పేజి సంఖ్య |
|---|---|---|
| 1. | మన జిల్లా | 104 |
| 2. | ఐదు రకాల ప్రాంతాలు | 117 |
| 3. | రెక్కలున్న నేస్తాలు | 128 |

# గణితము

**MATHEMATICS**

**TELUGU MEDIUM**

## మూడవ తరగతి

**STANDARD THREE**

**కాలావధి III**

**TERM III**

# 1 కాలం

## సమయాన్ని లెక్కించడం



గడియారం సమయాన్ని సూచిస్తుంది

గడియారాన్ని గమనించండి.

గడియారం ముఖ్య సంఖ్యలతో గుర్తించబడి ఉంటుంది (1 నుండి 12). గడియారం లో రెండు ముళ్లులు ఉంటాయి. ఒక ముళ్లు పొడవుగా, ఇంకొకటి పొట్టిగా ఉంటుంది.

పొడవైనది నిమిషాలముల్లు.
ఇది నిమిషాలను చూపిస్తుంది.

పొట్టిగా ఉన్న ముల్లు గంటల ముల్లు.
ఇది గంటలను చూపిస్తుంది.

నిమిషాల ముల్లు 12, దగ్గర ఉన్నప్పుడు, గంటలముల్లు
నిర్ణీత గంటను చూపిస్తుంది.

పొట్టిగా ఉన్న ముల్లు3 దగ్గర
పొడవైన ముల్లు12 దగ్గర
ఉంటే సమయం 3 గంటలు.
దీన్ని 3 : 00 అని రాయాలి.



1 గంట తర్వాత



ఈ గడియారంలో గంటల ముల్లు 4 దగ్గర
నిమిషాల ముల్లు 12 దగ్గర ఉన్నాయి.
అందువల్ల సమయం 4 గంటలు.

**ఉపాధ్యాయులకు సూచన**

పిల్లలకు మాదిరి గడియారాన్ని ఉపయోగించి
సమయాన్ని లెక్కించడం ఎలాగో నేర్పించండి.


గణితము

## అభ్యాసం 1


1) సరైన సమయాన్ని ✓ తో గుర్తించండి.

| | | | | |
|---|---|---|---|---|
|  | 1 గంట తర్వాత |  |  |  |
|  | 2 గంటల తర్వాత |  |  |  |
|  | 3 గంటల తర్వాత |  |  |  |
|  | 2 గంటల ముందు |  |  |  |
|  | 1 గంట ముందు |  |  |  |
|  | 3 గంటల ముందు |  |  |  |

2) సరైన సమయాన్ని చెప్పండి. సమాధానాన్ని రాయండి.




3) కింది గడియారాల్లో గంటల ముల్లు, నిమిషాల ముల్లు గీయండి.



## నిమిషాల్ని లెక్కించడం

నడుస్తున్న గడియారంలో ముండ్లు తిరగడాన్ని గమనించండి.

**గంటల ముల్లుకన్నా నిమిషాల ముల్లు వేగంగా తిరుగుతుంది.**

నిమిషాల ముల్లు గడియారంలో ఉన్న ప్రతి చిన్న చుక్కను తాకుతూ పోతుంది

**గడియారంలో 60 చిన్న చుక్కలుంటాయి ప్రతి చుక్కను నిమిషం అంటాం.**

నిమిషాల ముల్లు ఒక సంఖ్య నుండి తరువాత సంఖ్యకు పోవడానికి 5 నిమిషాలు పడుతుంది. గంటల ముల్లు ఒక సంఖ్య నుండి తర్వాత సంఖ్యకు పోవడానికి 60 నిమిషాలు పడుతుంది.

**1 గంట = 60 నిమిషాలు**



### ఉదాహరణ

చిత్రాన్ని చూడండి.



ఏమి గమనించావు
ఇప్పుడు 9 గంటలు.



పొడవైన ముల్లు 1 దగ్గర ఉంది.
కాబట్టి ఇప్పుడు సమయం 9 : 05

### అభ్యాసం 2

1) ఐదేసి నిమిషాలుగా లెక్కించి సమయాన్ని రాయండి.





9 : 10













పై గడియారంలో ఏం జరిగిందో మీ ఉపాధ్యాయునితో చర్చించు.

2) గడియారాన్ని చూసి సమయాన్ని చెప్పండి. సమాధానాలను గళ్ళలో రాయండి.



3) ఇవ్వబడిన సమయానికి తగినట్లు గడియారంలో చిన్న ముల్లును పెద్ద ముల్లును గీయండి.



3 : 30 | 9 : 45 | 11 : 15 | 12 : 20

## డిజిటల్ గడియారం

కింది వాటిని గమనించండి.



సాధారణ గడియారం




డిజిటల్ గడియారం


ఏమి తెలుసుకున్నావు ?

డిజిటల్ గడియారంలో నిమిషాల ముల్లు, గంటల ముల్లు ఉండవు.





**కృత్యం 1**

1) డిజిటల్ గడియారాల్లో సమయాన్ని గుర్తించండి.



2) డిజిటల్ గడియారంలో చూపిన సమయాన్ని సాధారణ గడియారంలో చిన్నముల్లు, పెద్ద ముల్లు గీసి చూపండి.







**నీకు తెలుసా?**

1 రోజు = 24 గంటలు

| 12 గంటలు | 12 గంటలు |
|---|---|
| అర్ధ రాత్రి 12 నుండి మధ్యాహ్నం12 వరకు | మధ్యాహ్నం12 నుండి అర్ధ రాత్రి 12 వరకు |

అర్ధ రాత్రి 12 నుండి మధ్యాహ్నం12 వరకు ఉన్న సమయాన్ని పూర్వాహ్ణం (a.m.) అంటారు.

మధ్యాహ్నం12 నుండి అర్ధ రాత్రి 12 వరకు ఉన్న సమయాన్ని అపరాహ్ణం (p.m.) అంటారు.





అర్ధ రాత్రి 12 గంటల సమయాన్ని p.m. అని గుర్తించకూడదు.
మధ్యాహ్నం 12 గంటల సమయాన్ని a.m. అని గుర్తించకూడదు.

## అభ్యాసం 3

1) కింది ఇవ్వబడిన సంఘటనలకు తగినట్లు పూర్వాహ్ణం/అపరాహ్ణం a.m. లేదా p.m. గుర్తించండి

1. 7 : 45 కు అల్పాహారం తినడం — 7 : 45 a.m.

2. 12 : 15 కు మధ్యాహ్నం భోజనం

3. 3 : 30 కు పాఠశాలలో కరాటే శిక్షణ

4. 8 : 30 కు ప్రార్థన

5. 4 : 00 కు పాఠశాల ముగిసే సమయం

6. 5 : 00 కు సూర్యోదయం

7. 6 : 00 కు సూర్యాస్తమయం

8. రాత్రి 11 : 35

9. రాత్రి 2 : 30

10. మధ్యాహ్నం 1 : 30

గణితము

2) నీ దినచర్యకు a.m. లేక p.m. తో గుర్తించు

| | | |
|---|---|---|
| నిద్ర లేచే సమయం | : | |
| పళ్లుతోమే సమయం | : | |
| అల్పాహార సమయం | : | |
| పాఠశాలకు వెళ్ళే సమయం | : | |
| మధ్యాహ్న భోజన సమయం | : | |
| ఆటలాడే సమయం | : | |
| దూరదర్శిని చూసే సమయం | : | |
| రాత్రి భోజన సమయం | : | |
| ఇంటిపని చేసే సమయం | : | |
| రాత్రి పడుకునే సమయం | : | |
















### చేయవలసిన పని

గోడ గడియారాలు మరియు చేతి గడియారాల చిత్రాల్ని సేకరించండి.

# క్యాలండరు

## పునర్విమర్శ

| | | |
|---|---|---|
| 1 వారం | = | 7 రోజులు |
| 1 నెల | = | 30 రోజులు |
| 1 సంవత్సరం | = | 365 రోజులు |




గణితము

**I. ఖాళీలను పూరించండి.**

1) ఒక సంవత్సరానికి ______ రోజులు.


2) ఒక వారానికి ______ రోజులు.

3) వారంలోని మొదటి రోజు ______

4) పన్నెండు నెలలు ______ సంవత్సరం

5) సంవత్సరంలోని మొదటి నెల ______

**II. నెలల వరుస ప్రకారం చుక్కల్ని కలపండి. రంగువేయండి.**




## క్యాలండరు గూర్చి తెలుసుకోవడం

క్యాలండరు ఒక సంవత్సరంలోని రోజులు, వారాలు, నెలల్ని తెలుపుతుంది. **జనవరి 1 నుండి డిసెంబరు 31 వరకు** ఉన్న రోజుల్ని **క్యాలండర్ సంవత్సరం** అంటాం.

రెండు రకాల క్యాలండర్లు ఉన్నాయి.

### రోజువారి క్యాలండరు




### నెలవారి క్యాలండరు

**మార్చ్ 2014**

| ఆ | సో | మం | బు | గు | శు | శ |
|---|---|---|---|---|---|---|
| 30 | 31 | | | | | 1 |
| 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
| 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 |
| 23 | 24 | 25 | 26 | 27 | 28 | 29 |

**2014**

**జనవరి**

| ఆ | సో | మం | బు | గు | శు | శ |
|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
| 26 | 27 | 28 | 29 | 30 | 31 | |

**ఫిబ్రవరి**

| ఆ | సో | మం | బు | గు | శు | శ |
|---|---|---|---|---|---|---|
| | | | | | | 1 |
| 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
| 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 |
| 23 | 24 | 25 | 26 | 27 | 28 | |

**మార్చ్**

| ఆ | సో | మం | బు | గు | శు | శ |
|---|---|---|---|---|---|---|
| 30 | 31 | | | | | 1 |
| 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
| 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 |
| 23 | 24 | 25 | 26 | 27 | 28 | 29 |

**ఏప్రిల్**

| ఆ | సో | మం | బు | గు | శు | శ |
|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3 | 4 | 5 |
| 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 |
| 27 | 28 | 29 | 30 | | | |

**మే**

| ఆ | సో | మం | బు | గు | శు | శ |
|---|---|---|---|---|---|---|
| | | | | 1 | 2 | 3 |
| 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 |
| 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 |
| 25 | 26 | 27 | 28 | 29 | 30 | 31 |

**జూన్**

| ఆ | సో | మం | బు | గు | శు | శ |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 |
| 22 | 23 | 24 | 25 | 26 | 27 | 28 |
| 29 | 30 | | | | | |

**జూలై**

| ఆ | సో | మం | బు | గు | శు | శ |
|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3 | 4 | 5 |
| 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 |
| 27 | 28 | 29 | 30 | 31 | | |

**ఆగస్టు**

| ఆ | సో | మం | బు | గు | శు | శ |
|---|---|---|---|---|---|---|
| 31 | | | | | 1 | 2 |
| 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 |
| 24 | 25 | 26 | 27 | 28 | 29 | 30 |

**సెప్టెంబర్**

| ఆ | సో | మం | బు | గు | శు | శ |
|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 |
| 21 | 22 | 23 | 24 | 25 | 26 | 27 |
| 28 | 29 | 30 | | | | |

**అక్టోబర్**

| ఆ | సో | మం | బు | గు | శు | శ |
|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
| 26 | 27 | 28 | 29 | 30 | 31 | |

**నవంబర్**

| ఆ | సో | మం | బు | గు | శు | శ |
|---|---|---|---|---|---|---|
| 30 | | | | | | 1 |
| 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
| 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 |
| 23 | 24 | 25 | 26 | 27 | 28 | 29 |

**డిసెంబరు**

| ఆ | సో | మం | బు | గు | శు | శ |
|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 |
| 21 | 22 | 23 | 24 | 25 | 26 | 27 |
| 28 | 29 | 30 | 31 | | | |


## కృత్యం 2

క్యాలండరు చూసి ఖాళీలను పూరించండి.

1. 31 రోజులు ఉన్న నెలల సంఖ్య ______
2. 30 రోజులు ఉన్న నెలల సంఖ్య ______
3. నవంబరు నెలలో ______ రోజులు.
4. ఫిబ్రవరి నెలలోని వారాల సంఖ్య ______
5. సంవత్సరంలోని చివరి నెల ______
6. సంవత్సరంలోని ఆరవ నెల ______
7. వేసవి సెలవులు ______ నెలలో వస్తాయి.
8. ఆగస్ట్ నెలలో ______ రోజులు.
9. జూన్, ఆగస్ట్ నెలల మధ్యలో వచ్చే నెల ______
10. ‘ ఫి ’ అక్షరంతో ప్రారంభమయ్యే నెల ______

### చేతి పిడికిలి

ప్రతి నెలలోని రోజులను సులభంగా గుర్తించుకోవడం.



## కృత్యం 3

చిత్రాన్ని చూసి ఖాళీలను పూరించండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | జనవరి | 31 రోజులు | 7. | జూలై | |
| 2. | ఫిబ్రవరి | | 8. | ఆగస్టు | |
| 3. | మార్చ్ | | 9. | సెప్టెంబర్ | |
| 4. | ఏప్రిల్ | | 10. | అక్టోబర్ | |
| 5. | మే | | 11. | నవంబర్ | |
| 6. | జూన్ | | 12. | డిసెంబరు | |

### లీపు సంవత్సరం :

**ఫిబ్రవరి 2012**

| ఆ | సో | మం | బు | గు | శు | శ |
|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
| 26 | 27 | 28 | 29 | | | |

**ఫిబ్రవరి 2013**

| ఆ | సో | మం | బు | గు | శు | శ |
|---|---|---|---|---|---|---|
| | | | | | 1 | 2 |
| 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 |
| 24 | 25 | 26 | 27 | 28 | | |

2013 ఫిబ్రవరి నెలలో 28 రోజులు, 2012 ఫిబ్రవరి నెలలో 29 రోజులు. ఎందుకు?

ఎందుకంటె 2012 లీపు సంవత్సరం. ప్రతి నాలుగు సంవత్సరానికి ఒకసారి లీపు సంవత్సరం వస్తుంది. లీపు సంవత్సరంలో ఫిబ్రవరి నెలకు 29 రోజులు ఉంటాయి.

గణితము

## కృత్యం 4

| జనవరి 2014 | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఆ | సో | మం | బు | గు | శు | శ |
| | | | 1 | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
| 26 | 27 | 28 | 29 | 30 | 31 | |
| | | | | | | |

పైన ఇవ్వబడిన క్యాలండరు చూసి ఖాళీలను పూరించండి.

1. 2014 జనవరి నెలలోని రోజుల సంఖ్య ______
2. ఆదివారాల సంఖ్య ______
3. సెలవుల సంఖ్య ______
4. జనవరి 14 ఏ రోజు ______
5. గణతంత్ర దినోత్సవం ఏ రోజు ______
6. సంవత్సరం ప్రారంభమయ్యే రోజు ______


## కృత్యం 5

2014 వ సంవత్సరం క్యాలండరు చూసి గళ్ళను పూరించండి.

| | తేది మరియు నెల | రోజు |
|---|---|---|
| 1. ఉపాధ్యాయుల దినోత్సవం | | |
| 2. స్వాతంత్ర్య దినోత్సవం | | |

| | | |
|---|---|---|
| 3. గణతంత్ర దినోత్సవం | | |
| 4. గాంధి జయంతి | | |
| 5. పిల్లల దినోత్సవం | | |
| 6. విద్యా అభివృద్ధి దినోత్సవం | | |

## తేదీని చదవడం




పుట్టిన రోజును రాసే విధం:

| తేది | నెల | సంవత్సరం |
|---|---|---|
| 02 | 10 | 1869 |

## కాలానుక్రమణి

జరిగిన సంఘటనల్ని కాలక్రమానుగతంగా నమోదు చేయడాన్ని కాలానుక్రమణి అంటారు.

కింది జాతియ నాయకుల పుట్టిన తేదీలను కాలానుక్రమంగా పట్టిక చేయండి.

కామరాజు, గాంధీజీ, అన్నాదురై, డా. అంబేద్కర్,
జవహర్‌లాల్ నెహ్రూ

## కార్యాచరణ పత్రం

తేది:..................

1. సంవత్సరంలో ______ నెలలు

2. లీపు సంవత్సరంలో ఫిబ్రవరి నెలకు రోజులు. ______

3. 2013 ______ సంవత్సరం కాదు.

4. గడియారంలోని చిన్న ముల్లు దేనిని సూచిస్తుంది. ______

5. కాలాన్ని గుర్తించండి.



______

6. ముల్లులు గీయండి.



12 : 15

7. a.m. లేదా p.m. గుర్తించండి.

సచిన్ సాయంత్రం 4.00 గంటలకు క్రికెట్ ఆడాడు. ______

సూర్యుడు ______ 5.30 కు ఉదయించాడు.

8. నీ పుట్టిన రోజు:

| తేది | నెల | సంవత్సరం |
|---|---|---|
| | | |

9. లీపు సంవత్సరం ప్రతి ______ సంవత్సరాలకు ఒకసారి వస్తుంది.

అభిప్రాయాలు

ఉపాధ్యాయుల సంతకం.

గణితము

# 2 డబ్బు

మారకానికి డబ్బు ఒక మాధ్యమం. వస్తువుల్ని కొనడానికి డబ్బును ఉపయోగిస్తాం. ఇండియాలో డబ్బు యొక్క ప్రమాణం రూపాయి.



ఇండియాలో డబ్బును రూపాయలు, పైసలుగా చెప్పవచ్చు.

పైసాను 'పై 'అని, రూపాయలను 'రూ' అని రాస్తాం, రూపాయల్ని, పైసల్ని వేరుచేసి చూపడానికి మధ్యలో ( • ) ఒక చుక్క ఉపయోగిస్తాం.

### ఉదాహరణ


అరవై రూపాయల యాభై పైసల్ని అంకెలలో 60.50. అని చెప్పవచ్చును.

భారత ప్రభుత్వం మన డబ్బుకు ₹ గుర్తును పరిచయం చేసింది కాబట్టి, రూ 60.50 పైసల్ని ₹ 60.50 అనిరాస్తున్నాం.


### మన భారతదేశపు డబ్బు



**రూపాయలు :**



**చిల్లర డబ్బులు:**




## రూపాయికి, పైసలకి గల సంబంధం

**100 పైసలు = 1రూపాయి**



### రూపాయి విలువకు తగ్గట్లు వివిధ నాణేల్ని ఉపయోగించడం.



**ఉపాధ్యాయులకు సూచన**

1 పైసా, 2 పైసలు, 5 పైసలు, 10 పైసలు, 20 పైసలు , 25 పైసలు ఇప్పుడు చెలామణిలో లేవు.

♦ రూపాయి నోటు మరియు 2 రూపాయల నోటు ప్రస్తుతం చెలామణిలో లేవు అనే విషయాన్ని పిల్లలకు తెలియచేయండి.

### అభ్యాసం 1

1. కింది వాటిని జతపరచండి :

| | |
|---|---|
| ₹ 250 |  |
| ₹ 650 |  |
| ₹ 1000 |  |


## రూపాయల్ని, పైసల్ని ఏ విధంగా రాయాలో నీకు తెలుసా ?



మన దగ్గర 20 రూపాయలు, 50 పైసలు ఉన్నాయి. దీన్నే 20 రూపాయల 50 పైసలు అని చదువుతాం. దీన్నే రూ . 20.50 అని లేక ₹ 20.50 అని రాయాలి.



2. కింది గళ్ళను నింపండి :

| | |
|---|---|
|  | ₹ 50. 25 |
|  | |
|  | |
|  | |
|  | |

గణితము

3. ఈ కింది చిత్రాన్ని చూడండి :




ఈ వస్తువులకు తగిన రూపాయల నోట్లను గుర్తించండి .

| వస్తువు | వెల |
|---|---|
| బంతి | 100, 100, 50, 50 |
| పుస్తకం | 100, 100, 100, 100, 100 |
| పెన్సిలు డబ్బా | 20, 20, 10, 10 |
| సంచి | 100, 100, 100, 50, 20 |
| బూట్లు | 500, 500, 100, 100, 100, 50 |
| చొక్కా | 500, 100, 100, 100, 50 |
| ప్యాంటు | 500, 100, 100, 50, 50, 50 |
| టార్చి | 100, 50, 20, 20, 10 |
| బొమ్మ | 100, 50, 20, 10 |
| బ్యాటు | 100, 100, 50, 20, 20, 10 |

## డబ్బును కూడడం, తీసివేయడం

సంఖ్యల్ని కూడడం, తీసివేయడం లాగే డబ్బును కూడడం, తీసివేయడం చేయవచ్చును




### ఉదాహరణ

₹ 60.50 , ₹ 70.00. కూడండి

| | | |
|---|---|---|
| | ₹ 60 . 50 | రూపాయల్ని పైసల్ని వేర్వేరుగా రాయి. |
| + | ₹ 70 . 00 | పైసల్ని కూడి పైసల కింద రాయి. |
| | ₹ 130 . 50 | రూపాయల్ని కూడి రూపాయల కింద రాయి. |

60 రూపాయల 50 పైసల నుండి 20 రూపాయలను తీసివేయండి

| | | |
|---|---|---|
| | ₹ 40 . 50 | రూపాయల్ని, పైసల్ని వేర్వేరుగా రాయి. |
| – | ₹ 20 . 00 | పైసల్ని తీసివేసి పైసల కింద రాయి. |
| | ₹ 20 . 50 | రూపాయల్ని తీసివేసి రూపాయల కింద రాయి. |

## అభ్యాసం 2

1) కూడిక

| | | | |
|---|---|---|---|
| | ₹ | 10 | . 50 |
| + | ₹ | 15 | . 00 |
| | | | |

| | | | |
|---|---|---|---|
| | ₹ | 70 | . 50 |
| + | ₹ | 20 | . 10 |
| | | | |

| | | | |
|---|---|---|---|
| | ₹ | 300 | . 10 |
| + | ₹ | 200 | . 40 |
| | | | |

2) తీసివేత

| | | | |
|---|---|---|---|
| | ₹ | 90 | . 50 |
| – | ₹ | 70 | . 20 |
| | | | |

| | | | |
|---|---|---|---|
| | ₹ | 80 | . 60 |
| – | ₹ | 30 | . 50 |
| | | | |

| | | | |
|---|---|---|---|
| | ₹ | 450 | . 70 |
| – | ₹ | 150 | . 20 |
| | | | |

### ఉదాహరణ

1) రాజు ₹40.50కు ఒక జామ్ డబ్బాను, ₹20.25 ఒక రొట్టెను కొన్నాడు. అతను పెట్టిన మొత్తం ఖర్చు ఎంత?

| | | |
|---|---|---|
| జామ్ డబ్బా వెల | = | ₹ 40 . 50 |
| రొట్టె వెల | = + | ₹ 20 . 25 |
| మొత్తం ఖర్చు | = | ₹ 60 . 75 |

2) రాధ ₹ 50.50 తీసుకుని సంతకి వెళ్ళింది. ₹ 20.25 లకు మిఠాయిలు కొనింది. ఆమె దగ్గర మిగిలిన డబ్బు ఎంత ?

| | | |
|---|---|---|
| తీసుకు వెళ్ళిన మొత్తం డబ్బు | = | ₹ 50 . 50 |
| ఖర్చు పెట్టింది | = – | ₹ 20 . 25 |
| మిగిలిన డబ్బు | = | ₹ 30 . 25 |

## అభ్యాసం 3

ఈ ఆట వస్తువుల్ని కొనడానికి
నేనుఎంత ఖర్చు పెట్టాలి ?





నావద్ద ₹ 500 ఉంది, బ్యాట్‌ను, బంతిని
కొన్న తర్వాత నా దగ్గర ఎంత మిగిలి ఉంటుంది ?




బిస్కెట్లు మరియు చాక్లెట్లు కొనాలంటే అంగడివానికి
ఎంత డబ్బు ఇవ్వాలి ?







### చేయవలసిన పని

మీ తరగతి గదిలో ఒక మాదిరి అంగడి ఏర్పాటు చేయండి

## రసీదులు మరియు ధరల పట్టిక

మనం కొన్న వస్తువులు, దాని వెల, చెల్లించిన మొత్తం, కొన్న తేది, రసీదు సంఖ్య, అంగడిపేరు మొదలైన వాటిని తెలుసుకోవడానికి రసీదులు ఉపయోగపడతాయి.



రాము పుస్తకాల అంగడికి వెళ్ళి కింది వస్తువుల్ని కొన్నాడు. ఇవ్వబడిన రసీదుల నుండి వస్తువుల వెల అతను చెల్లించిన మొత్తం తెలుసుకోవచ్చును.

| రసీదు సంఖ్య : 767<br>తేది : 08.09.2010 | | | | చైతన్య పుస్తకాల అంగడి<br>5,అన్నా రోడ్డు, చెన్నై | |
|---|---|---|---|---|---|
| క్రమ. సంఖ్య | వస్తువులు | వస్తువుల సంఖ్య | వెల | డబ్బు | |
| | | | | రూ. | పై. |
| 1. | పేనా | 10 | 5.00 | 50 | 00 |
| 2. | నోటు పుస్తకం | 10 | 10.00 | 100 | 00 |
| 3. | రంగు పేనా | 6 | 15.00 | 90 | 00 |
| 4. | రంగు పెన్సిల్ | 2 | 20.00 | 40 | 00 |
| 5. | మార్కరు పేనా | 4 | 15.00 | 60 | 00 |
| | | | మొత్తం | 340 | 00 |

పై రసీదు సహాయంతో కింది ఖాళీలను పూరించండి.

1. అంగడి పేరు __________
2. రసీదు సంఖ్య __________
3. రసీదు తేది __________
4. కొన్న వస్తువుల మొత్తం __________
5. చెల్లించిన మొత్తం __________
6. మార్కరు పేనా వెల __________
7. రెండు రంగు పెన్సిళ్ల వెల __________
8. రంగు పేనా వెల __________
9. ఒక పేనా వెల __________
10. పది నోటు పుస్తకాల వెల __________

## అభ్యాసం 4

అంగడి నుండి ఈ కింది వస్తువుల్ని కొన్నారు. వస్తువులకు చెల్లించాల్సిన మొత్తం ఎంత ?

| క్రమ. సంఖ్య | వస్తువులు | వస్తువుల సంఖ్య | వెల | డబ్బు | |
|---|---|---|---|---|---|
| | | | | రూ. | పై. |
| 1. | జామ్ | 2 | 30.00 | 60 | 00 |
| 2. | తేనె డబ్బా | 3 | 15.00 | | |
| 3. | నెయ్యి ప్యాకెట్ | 1 | 70.00 | | |
| 4. | చల్లటి పానీయం | 2 | 40.00 | | |
| 5. | మిఠాయిలు | 4 | 6.00 | | |
| | | | మొత్తం | | |

### కృత్యం 1

పైనున్న రసీదును అనుసరించి వెల పట్టికను తయారు చేయండి.


| క్రమ. సంఖ్య | వస్తువులు | వస్తువుల సంఖ్య | డబ్బు |
|---|---|---|---|
| | | | |
| | | | |

### చేయవలసిన పని

పిల్లల్ని జట్లుగా విభజించి వాళ్ళను అనేక రకాలైన రసీదుల్ని, ధరల పట్టికలను సేకరించి తెమ్మని వాటితో ఆల్బం తయారుచేయమని చెప్పండి.

# 3 భిన్న సంఖ్యలు

ఇక్కడ ఒక పుచ్చ పండు ఉంది.
దీన్ని రెండుభాగాలు చేశారు.
ఈ రెండు భాగాల్ని గమనించండి.
ఈ రెండు భాగాలు సమానంగా ఉన్నాయా ?
లేదు. ఇవి రెండూ సమాన భాగాలు కావు.




ఇక్కడ మరొక పుచ్చపండు ఉంది.
దీన్ని రెండు భాగాలుగా చేశారు.
ఈ రెండు భాగాల్ని గమనించండి.
ఈ రెండు భాగాలు సమానంగా ఉన్నాయా ?
అవును, ఈ రెండు భాగాలు సమానంగా ఉన్నాయి.



గణితము

## అర్ధ భాగం



పై చిత్రాల నుంచి మీరు ఏం గమనించారు ?
ప్రతి చిత్రంలోను రెండు సమభాగాలు ఉన్నాయి.
అందులోని ఒక భాగానికి రంగు వేయబడి ఉంది.
ప్రతి భాగాన్ని ఒక అర్ధభాగం అంటారు.


దాన్ని అని $\frac{1}{2}$ అని రాస్తాం. 'అర్ధ భాగం' అని చదువుతాం.

## అభ్యాసం 1


**కింద ఇవ్వబడిన చిత్రాల్లో అర్ధభాగానికి రంగు వేయండి**




**ఉదాహరణ**




(a)




(b)



(c)




(d)



## పాతిక భాగం

**కింది చిత్రాలలో నువ్వు ఏం గమనించావు?**



ప్రతి చిత్రంలో నాలుగు సమ భాగాలున్నాయి, అందులో ఒక భాగానికి రంగు వేయబడి ఉంది.


రంగు వేసిన భాగాన్ని పాతిక భాగం అంటాం.

దీన్ని $\frac{1}{4}$ అని రాస్తాం, '**పాతిక భాగం**' అని చదువుతాం.

## అభ్యాసం 2

**ప్రతి చిత్రంలో పావు భాగానికి రంగు వేయండి.**


**ఉదాహరణ**




(a)




(b)



(c)




(d)



## ముప్పావు భాగం

**కింది చిత్రంలో నువ్వు ఏమి గమనించావు ?**



ప్రతి చిత్రంలో నాలుగు సమ భాగాలున్నాయి.

అందులో మూడు భాగాలకు రంగు వేయబడి ఉంది.

అందువల్ల రంగు వేసిన భాగాన్ని నాలుగింట మూడు భాగాలు అంటాం .

దీన్ని $\frac{3}{4}$ అని రాస్తాం. నాలుగింట మూడు భాగాలు / **ముప్పావు భాగం** అని చదువుతాం.

$\frac{1}{2}$ , $\frac{1}{4}$ , $\frac{3}{4}$ వీటినే భిన్న సంఖ్యలు అంటాం




## అభ్యాసం 3




**కింద ఇవ్వబడిన చిత్రాల్లో (ముప్పాతిక భాగానికి) రంగులు వేయండి.**


**ఉదాహరణ**




(a)




(b)




(c)



(d)




(e)



### కింది సమూహంలో భిన్నం :

కింది ఉదాహరణాన్ని గమనించండి.
ఇక్కడ నాలుగు గాలిపటాలు ఉన్నాయి.
అందులో మూడు ఎర్ర రంగు గాలి పటాలు
అందువల్ల ఎర్రరంగు గాలి పటాలు, ముప్పాతిక భాగం.
పచ్చరంగు గాలిపటాలు పాతిక భాగం అని చెప్పాలి.






## అభ్యాసం 4


**ఇవ్వబడిన కింది సమూహాలకు రంగు వేయండి.**

**ఉదాహరణ**


నాలుగింట ఒకటికి రంగు వేయండి




(a) నాలుగింట రెండు



(b) రెంటిలో సగం




(c) నాలుగింట మూడు



## అభ్యాసం 5


**(a) రంగు వేసిన భాగానికి భిన్నం రాయండి.**

**ఉదాహరణ**




$\frac{1}{2}$


(a)




(b)



(c)




(d)




**(b) సరైన భిన్న రూపాన్ని వృత్తం గీసి గుర్తించండి.**

**ఉదాహరణ**




$\frac{2}{4}$   ( $\frac{1}{4}$ )   $\frac{3}{4}$

a)



$\frac{1}{4}$   $\frac{2}{4}$   $\frac{3}{4}$


b)



$\frac{1}{4}$   $\frac{2}{4}$   $\frac{3}{4}$


**(c) కింది సమూహాల్లో రంగు వేసిన భాగానికి సరైన భిన్నం రాయండి.**

**ఉదాహరణ**




$\frac{3}{4}$ భాగం నీలి రంగు పెన్సిళ్ళు

a)




☐ భాగం పచ్చరంగు టోపీలు

b)



☐ భాగం నల్ల రంగు దువ్వెనలు


c)




☐ భాగం ఎర్రరంగు కార్లు

**(d) ప్రతి సమూహంలోని అర్ధభాగానికి రంగు వేయండి.**

a)




b)




**(e) ప్రతి సమూహంలోని పాతిక భాగానికి రంగు వేయండి.**


a)



b)




**(f) కింది సమూహంలోని ముప్పాతిక భాగానికి రంగు వేయండి.**





## కృత్యం 1


☺ వృత్తాకారంలో ఒక కాగితాన్ని తీసుకోండి.




☺ దాన్ని రెండు అర్ధభాగాలుగా మడవండి.



☺ దాన్ని చిత్రంలో చూపినట్లు మళ్ళీ రెండు సమ అర్ధభాగాలుగా మడవండి.



☺ ఇప్పుడు కాగితం మడతల్ని విప్పండి



కాగితంలో ఉన్న నాలుగు భాగాల్ని గమనించండి.

$\frac{1}{2}$, $\frac{1}{4}$, $\frac{3}{4}$ మొదలైన భిన్నాల్ని కాగితంలో గమనించండి.


## లవం, హారం

$\frac{1}{2}$ , $\frac{1}{4}$ మరియు $\frac{3}{4}$ వీటిని భిన్న సంఖ్యలు అని అంటాం





| భిన్నం | లవం | హారం |
|---|---|---|
| $\frac{1}{2}$ | 1 | 2 |
| $\frac{1}{4}$ | 1 | 4 |
| $\frac{3}{4}$ | 3 | 4 |

## సమాన భిన్నం



చిత్రం (1)



చిత్రం (2)

మొదటి చిత్రంలో వృత్తం రెండు సమానభాగాలుగా చేయబడింది. అందులో ఒక భాగానికి రంగు వేయబడి ఉంది. రంగు వేయబడిన భాగం యొక్క భిన్నం $\frac{1}{2}$.


రెండవ చిత్రంలో వృత్తం నాలుగు సమాన భాగాలుగా చేయబడి ఉంది. అందులో రెండు భాగాలకు రంగు వేయబడి ఉంది.

రంగు వేసిన భాగం యొక్క భిన్నం $\frac{2}{4}$.


రెండు వృత్తాల్లోనూ రంగు వేసిన భాగాలు సమానంగా ఉండడాన్ని గమనించారా?

**అందువల్ల, $\frac{1}{2}$ మరియు $\frac{2}{4}$ అనేవి సమాన భిన్నాలు.**


**కింది చిత్రాలను గమనించండి.**



చిత్రం(1)



చిత్రం(2)



చిత్రం(3)

మొదటి చిత్రంలోని వృత్తం 2 సమాన భాగాలుగా చేయబడి ఉంది. రెండు భాగాలకూ రంగు వేయబడి ఉంది. రంగు వేయబడ్డ భాగం యొక్క భిన్నం $\frac{2}{2}$.

రెండవ చిత్రంలోని వృత్తం 3 సమాన భాగాలుగా చేయబడి ఉంది. మూడు భాగాలకూ రంగు వేయబడి ఉంది. రంగు వేయబడ్డ భాగం యొక్క భిన్నం $\frac{3}{3}$.

మూడవ చిత్రంలోని వృత్తం 4 సమాన భాగాలుగా చేయబడి ఉంది. నాలుగు భాగాలకూ రంగు వేయబడి ఉంది. రంగు వేయబడ్డ భాగం యొక్క భిన్నం $\frac{4}{4}$.

పై వృత్తాల నుండి నీవేమి తెలుసుకున్నావు?

వృత్తంలో రంగు వేయబడ్డ భాగాలన్నీ సమానం.

**$\frac{2}{2}$, $\frac{3}{3}$, $\frac{4}{4}$ మొదలగునవి సమాన భిన్నాలు.**

# 4 అమరికలు


## మన పరిసరాల్లోని అమరికలు

నిత్య జీవితంలో మనం అనేక అమరికల్ని చూస్తున్నాం.



"వస్తువులు, సంఘటనలు, సంఖ్యలు,
ఒక ప్రత్యేక పద్ధతిలో పునారావృతం అయినపుడు
అమరికలు ఏర్పడుతాయి"

### ఉదాహరణ









వస్తువులు, రేఖాగణిత ఆకారాలు, చిత్రాలు, సంఖ్యలు, శబ్దాలు, తాకడం (తట్టడం) శారీరక చర్యలు (చప్పట్లు కొట్టడం, ఎగరడం,) మొదలైనవి ఉపయోగించి మనం అనేక విధాలైన అమరికలు ఏర్పరచ వచ్చును.

## రేఖా గణిత అమరికలు


**అమరికలు రెండు రకాలు**

1. పెరిగే అమరికలు
2. మరల మరల వచ్చే అమరికల

## పెరిగే అమరికలు


కొన్ని అమరికలు (డిజైన్లు) సరళ మార్గంలో మరియు రేఖా చిత్ర రూపాలలో పెరిగినట్లయితే వాటిని **పెరిగే అమరికలు అంటారు.**


## ఉదాహరణ




## అభ్యాసం 1

### అమరికలను కొనసాగించడం

①  ______________________


②  ______________________


③  ______________________

## మరల మరల వచ్చే అమరికలు

సరళ మార్గంలో, రేఖా చిత్రాల రూపంలో కొన్ని ఆకృతులు, డిజైన్లు మరల మరల ఏర్పడినట్లయితే వీటిని **మరల మరల వచ్చే అమరికలు** అంటారు.

**ఉదాహరణ**






**అభ్యాసం 2**


### అమరికలను కొనసాగించడం

(1)



______________

(2)



______________


(3)



______________

## కృత్యం 1

→ → → ఈ అమరికల్ని అనుసరిస్తూ ఇంటినుండి బడికి వెళ్ళడం




**ఇది చేయండి** మీకు ఇష్టమైన అమరికల్ని ఏర్పరచండి.

(i) ఆకుల సహాయంతో (ii) పువ్వుల సహాయంతో

(iii) కాగితపు తట్టలోనున్న బొట్లు, స్టిక్కర్లు, చమికీల సహాయంతో

(iv) రంగుల గుండీల సహాయంతో (v) రంగు కాగితంలోని రేఖా చిత్రాల సహాయంతో

## సంఖ్యలలో అమరికలు

కొన్ని చిత్రాలతో మనం ఆకృతులు ఏర్పరచాం. సంఖ్యలతో కూడా మనం ఆకృతులు ఏర్పరచవచ్చును.

| 5, 10, 15, 20, ... | 10, 20, 30, 40, ... | 20, 40, 60, 80, 100, ... |
|---|---|---|

సంఖ్యలలో కూడా రెండు రకాలు అమరికలున్నాయి

1. పెరిగే అమరికలు
2. మరల మరల వచ్చే అమరికలు.

## పెరిగే అమరికలు

సరి, బేసి సంఖ్యలచే కొన్ని సంఖ్యల అమరికలు పెరిగినట్లయితే వాటిని పెరిగే అమరికలు అంటాం.

**ఉదాహరణ**

1, 3, 5, 7,...

10, 20, 30,...

17, 19, 21,...

## మరల మరల వచ్చే అమరికలు

సరి, బేసి సంఖ్యలచే కొన్ని సంఖ్య అమరికలు మరల మరల వచ్చినట్లయితే వాటిని మరల మరల వచ్చే అమరికలు అంటాం.

**ఉదాహరణ**

744, 744, 744, ........

156, 156, 156, ........

101, 101, 101, ........


### అభ్యాసం 3


**ఈ కింది అమరికలను పూరించండి.**


| | |
|---|---|
| a) 2, 4, 6, 2, 4, ____, ____, ____ | d) 15, 25, 35, 15, ____, ____, ____ |
| b) 1, 3, 6, 10, ____, ____, ____ | e) 111, 222, 333, ____, ____, ____ |
| c) 1, 3, 7, 13, ____, ____, ____ | f) 10, 20, 30, 10, ____, ____, ____ |

## అభ్యాసం 4


a) ఈ కింది అమరికలను పూరించండి.







b) జతపరచండి. అమరికలను పూరించండి.



**c) అమరికలను గమనించి వరుసను పూరించండి.**

a) 3, 6, 9, 12, 15,

b) 4, 8, 12, 16, 20,

c) 395, 390, 385, 380, 375,

d) 120, 130, 140, 150,

e) 11, 22, 33, 44, 55, 11 ,

**d) ఈ కింది వాటిని పూరించండి.**



2 పువ్వులు | 4 పువ్వులు | 7 పువ్వులు | ____ పువ్వులు




3 బలూన్లు | 5 బలూన్లు | 7 బలూన్లు | ____ బలూన్లు


## సౌష్ఠవం

### కృత్యం 2


**మెట్టు1 :** ఒక కాగితం తీసుకుని సగానికి మడవండి.




**మెట్టు 2 :** మీకు ఇష్టమైన ఆకారాన్ని మడిచిన కాగితపు అంచులో గీయండి.



**మెట్టు 3 :** గీసిన ఆకారాన్ని కత్తిరించండి.



**మెట్టు 4 :** మడత విప్పండి





రెండు అర్ధభాగాలు ఒకే విధంగా ఉండడాన్ని గమనించవచ్చు. చిత్రాన్ని రెండు సమానభాగాలుగా విభజించే రేఖను **సౌష్ఠవ రేఖ** అని అంటారు.

### ప్రయత్నించండి !

సౌష్ఠవ ఆకారాల్లో ఒక సగ భాగం అనేది మరొక సగభాగానికి బింబం లాంటిది.

## కృత్యం 3


- ★ ఒక కాగితపు ముక్కను తీసుకోండి
- ★ కొన్ని చుక్కల సిరాను కాగితంపై చల్లండి
- ★ కాగితాన్ని రెండుగా మడిచి వత్తండి
- ★ కాగితాన్ని తెరవండి. మీకు సౌష్ఠవ చిత్రం లభిస్తుంది.



### ఉదాహరణ

**ఈ కింది సౌష్ఠవ అక్షరాలలో సౌష్ఠవ రేఖల్ని గమనించండి.**

ఒక చిత్రాన్ని రెండు సమభాగాలుగా ఎలా విభజించడం




## చేయవలసిన పని

పై తెలుపబడిన ఆకృతులలాగ విద్యార్థుల్ని సౌష్ఠవ ఆకృతుల్ని రూపొందించేటట్లు చేసి వాటిని తరగతి గదిలో ప్రదర్శించడం.


### అభ్యాసం 5

1) సౌష్ఠవ చిత్రాలకు రంగులు వేయండి.



**2) ఈ కింది చిత్రాలకు సౌష్ఠవ రేఖలు గీయండి.**


1)




2)




3)



4)



5)




6)




**3) సౌష్ఠవ రూపం వచ్చే విధంగా చిత్రంలోని మిగిలిన అర్ధ భాగాన్ని గీయండి.**


1)




2)




3)




4)



5)




6)



4) ఈ కింద ఇవ్వబడినవి సౌష్ఠవ అకృతులా? కావా? కనుక్కోండి.

✓ లేక ✗ లతో గుర్తించండి.

**ఉదాహరణ**



# 5 దత్తాంశం



**పై చిత్రాన్ని చూడండి. సరైన దత్తాంశాల్ని పూరించండి:**

| | | | |
|---|---|---|---|
| 1) భవనాల సంఖ్య | | 4) చెట్ల సంఖ్య | |
| 2) పక్షుల సంఖ్య | | 5) బాతుల సంఖ్య | |
| 3) తామర పువ్వుల సంఖ్య | | 6) చేపల సంఖ్య | |

## కృత్యం 1

**కింది ప్రశ్నలకు సంబంధించిన దత్తాంశాన్ని మీ పాఠశాల నుండి సేకరించండి.**

1) తరగతి గదుల సంఖ్య
2) ఉపాధ్యాయుల సంఖ్య
3) పురుష ఉపాధ్యాయుల సంఖ్య
4) మహిళా ఉపాధ్యాయుల సంఖ్య

5) చెట్లు, ద్విచక్ర వాహనాలు, సైకిళ్ళు, మరుగుదొడ్లు, కొళాయిల సంఖ్య

6) I, II, III, IV,V వ తరగతులలోని విద్యార్థుల సంఖ్య

## ప్రశ్నావళి నమూన :



దత్తాంశం మనకు సమాచారాన్ని అందిస్తుంది. విషయ సేకరణ వల్ల మనకు అనేక వాస్తవాలు తెలుస్తాయి.



సమాచారాన్ని సేకరించడానికి ఉపయోగించే ఒక పద్ధతే ప్రశ్నావళి

మనకు కావలసిన సమాచారాలపై ప్రశ్నలు తయారు చేయబడుతాయి.

గణితము

కుటుంబపు పెద్ద పేరు

కుటుంబంలోని సభ్యుల సంఖ్య

పెద్దలు | పిల్లలు

అక్షరాస్యుల సంఖ్య

చదువుతున్న పిల్లల సంఖ్య

బాలురు | బాలికలు

కుటుంబపు పెద్ద చేసే వృత్తి

కుటుంబపు మొత్తం ఆదాయం

విద్యార్థి మాతృ భాష

"దత్తాంశాల సేకరణ, ఇంటర్వ్యూ, ప్రశ్నావళి ద్వారా సమాచారాల్ని సేకరించే పద్ధతినే సర్వే అంటారు"

## కృత్యం 2

ఈ కింది పట్టిక వేసవి సెలవుల్లో స్నేహితులు ఆటల మైదానంలో గడిపిన సమయాన్ని తెలియజేస్తున్నది.

| రోజు / పేరు | సోమ | మంగళ | బుధ | గురు | మొత్తం గంటలు |
|---|---|---|---|---|---|
| బాలు | 2 | 1 | 2 | 1 | ............... |
| రాజా | 2 | 1 | 2 | 3 | ............... |
| మలర్ | 1 | 3 | 3 | 2 | ............... |
| వరుణ్ | 2 | 1 | 0 | 2 | ............... |
| సంధ్యా | 3 | 2 | 1 | 1 | ............... |

1. ఆటల మైదానంలో అత్యధిక సమయం గడిపింది ఎవరు?

2. ఆటల మైదానంలో తక్కువ సమయం గడిపింది ఎవరు?

3. గురువారం రోజు ఆటల మైదానంలో ఎవరు ఎక్కువ సమయం గడిపారు?

4. గురువారం రోజు ఆటల మైదానంలో సంధ్య గడిపిన సమయం ఎంత?

## ఇది చేయండి

మీ తరగతి విద్యార్థులకు వచ్చిన పాఠ్యవిషయాలు ఏవో అడిగి తెలుసుకుని వివరాలను ఈ పట్టికలో నమోదుపరచండి.

| వ.సంఖ్య | పాఠ్య భాగం | విద్యార్థుల సంఖ్య |
|---|---|---|
| 1. | తెలుగు | |
| 2. | తమిళం | |
| 3. | ఇంగ్లీషు | |
| 4. | గణితం | |
| 5. | పరిసర విజ్ఞానం | |
| 6. | సాంఘిక విజ్ఞానం | |
| 7. | బొమ్మలు గీయడం | |
| 8. | సంగణక యంత్రం | |
| 9. | సంగీతం | |
| 10. | సాధారణ పరిజ్ఞానం | |

[ ] ఎక్కువమందికి ఇష్టమైన పాఠ్య విషయం.

### గణన గుర్తులు

అంకెలను కనుగొనడానికి ముందు మన పూర్వీకులు వేళ్ళతో, దారపు ముడులతో, గణన గుర్తులతో లెక్కించెడివారు 'I' గుర్తును "గణన గుర్తు". అంటారు సులభంగా లెక్కించడానికి కోసం 4 గణన గుర్తుల తర్వాత ఐదవ గణన గుర్తుగా 卌 సూచించాం.

| సంఖ్య | గణన గుర్తులు |
|---|---|
| 1 | I |
| 2 | II |
| 3 | III |
| 4 | IIII |
| 5 | 卌 |
| 6 | 卌 I |
| 7 | 卌 II |
| 8 | 卌 III |
| 9 | 卌 IIII |
| 10 | 卌 卌 |

## కృత్యం 3

మూడవ తరగతి విద్యార్థులు గణితంలో సాధించిన మార్కులు ఈ కింది పట్టికలో ఇవ్వబడి ఉన్నాయి.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 40 | 60 | 48 | 52 | 58 | 43 | 58 | 40 | 60 | 52 |
| 52 | 58 | 48 | 40 | 60 | 40 | 40 | 53 | 52 | 43 |
| 43 | 52 | 40 | 48 | 53 | 60 | 60 | 52 | 40 | 48 |

పైన తెలుపబడిన మార్కుల్ని గణనగుర్తుల్ని ఉపయోగించి పట్టికలో రాయండి.

| మార్కులు | గణన గుర్తులు | విద్యార్థుల సంఖ్య |
|---|---|---|
| 40 | 卌 \|\| | 7 |
| 43 | | |
| 48 | | |
| 52 | | |
| 53 | | |
| 58 | | |
| 60 | | |
| | మొత్తం | |

## అభ్యాసం 1

ఒకబడిలో వ్యాయామ ఉపాధ్యాయుడు 20 మంది విద్యార్థుల ఎత్తుల్ని నమోదు చేశాడు.

| | | | | |
|---|---|---|---|---|
| 100 | 118 | 110 | 118 | 118 |
| 118 | 100 | 100 | 118 | 100 |
| 110 | 100 | 118 | 110 | 110 |
| 100 | 110 | 100 | 100 | 110 |

పై దత్తాంశాన్ని తగిన గణన గుర్తులతో పట్టికను తయారు చేయండి.



| ఎత్తు (సెం.మీలలో) | గణన గుర్తులు | విద్యార్థుల సంఖ్య |
|---|---|---|
| 100 | | |
| 110 | | |
| 118 | | |
| | మొత్తం | |

### చిత్ర రేఖాపటం

మొత్తం దత్తాంశాన్ని గుర్తులు, చిత్రాల రూపంలో తెలియజేసినట్లయితే నేర్చుకోవడం సులభం. ఈ విధంగా తెలియజేయడాన్నే **చిత్ర రేఖాపటం** అంటారు.

## కృత్యం 4

ఈ కింది చిత్రరేఖా పటం ఒక అంగడిలో అమ్మబడే బొమ్మల్ని తెలియజేస్తుంది :

| | |
|---|---|
| కారు |  |
| వ్యాన్ |  |
| బస్సు |  |
| బంతి |  |
| బొమ్మ |  |

పై చిత్ర రేఖా పటాన్ని చూసి కింది దత్తాంశాలను పూరించండి :

a) అమ్మబడిన బొమ్మల మొత్తం [ ]

b) అమ్మబడిన బంతుల మొత్తం [ 6 ]

c) తక్కువ సంఖ్యలో అమ్మబడిన బొమ్మ పేరు [ ]


d) ఎక్కువ సంఖ్యలో అమ్మబడిన బొమ్మ పేరు [ ]

e) అమ్మబడిన బస్సుల మొత్తం [ ]

## కృత్యం 5

**ఒక అంగడిలో వారంరోజుల్లో అమ్మబడిన ఆపిల్ పళ్ళను ఈ కింది చిత్ర రేఖా పటం తెలియజేస్తుంది.**

 = 10 ఆపిల్ పళ్ళు




**పై పట్టికలో ఇవ్వబడిన దత్తాంశాల సహాయంతో కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) ఆరు రోజుల్లో అమ్మబడిన ఆపిల్ పళ్ళ మొత్తం ______
2) గురువారం రోజు అమ్మబడిన ఆపిల్ పళ్ళ మొత్తం **40**
3) అత్యధికంగా అమ్మబడిన రోజు ______
4) తక్కువగా అమ్మబడిన రోజు ______
5) అమ్మకం సమానంగా జరిగిన రోజు ______ మరియు ______

## కృత్యం 6

**కింద ఇవ్వబడిన దత్తాంశాన్ని చిత్ర రేఖా పటం ద్వారా తెలియ జేయండి.**

 = 5 విద్యార్థులు

| తరగతి | విద్యార్థుల సంఖ్య |
|---|---|
| I | 15 |
| II | 20 |
| III | 25 |
| IV | 20 |
| V | 30 |

| | |
|---|---|
| 1 వ తరగతి |  |
| 2 వ తరగతి | |
| 3 వ తరగతి | |
| 4 వ తరగతి | |
| 5 వ తరగతి | |




తేది:..........................

**1) క్రికెట్‌జట్టు ఎంపిక కోసం 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఒక్కొక్క విద్యార్థి తీసిన పరుగులు కింద ఇవ్వబడినాయి.**

| | | | | |
|---|---|---|---|---|
| 30 | 30 | 32 | 40 | 45 |
| 32 | 30 | 40 | 45 | 40 |
| 32 | 32 | 32 | 30 | 40 |
| 45 | 40 | 45 | 45 | 40 |
| 30 | 30 | 32 | 32 | 30 |

గణన గుర్తుల సహాయంతో

పై దత్తాంశానికి పట్టిక తయారు చేయండి

| పరుగులు | గణన గుర్తులు | విద్యార్థుల సంఖ్య |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |

**2) పాఠశాలకు ఇవ్వబడిన కంప్యూటర్ల సంఖ్య కింద ఇవ్వబడింది.**




**పై చిత్ర రేఖా పటం సహాయంతో కింద ఇవ్వబడిన దత్తాంశాలను పూరించండి.**

గణితము

a) A పాఠశాలకు ఇవ్వబడిన కంప్యూటర్ల సంఖ్య

b) అన్ని పాఠశాలలకు ఇవ్వబడిన మొత్తం కంప్యూటర్ల సంఖ్య

c) D పాఠశాలకు ఇవ్వబడిన కంప్యూటర్ల సంఖ్య

d) B పాఠశాలకు ఇవ్వబడిన కంప్యూటర్ల సంఖ్య

**3) చిత్ర రేఖాపటం సహాయంతో ఒక్కొక్క తరగతిలో ఉన్న విద్యార్థుల సంఖ్యను తెలియజేయండి.**

అభిప్రాయాలు

ఉపాధ్యాయుని సంతకం

# 'నేను చేస్తా, నేను చేశా'

('I can, I did')

## విద్యార్థుల అభ్యసన కృత్యాల నమోదు పట్టిక

విషయం :

| వ.సం | తేది | పాఠ్యాంశ సంఖ్య | పాఠ్యభాగం | కృత్యాలు | అభిప్రాయ సూచన |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |